మురుగు కాలువలో చెత్తను తొలగిస్తున్న జీపీ సిబ్బంది

ఖమానలో పారిశుధ్య పనులు

వాంకిడి, జనవరి 8: మండలంలోని ఖమాన గ్రామంలో సోమవారం సర్పంచ్ పెందోర్ పవన్ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగు కాలువలు శుభ్రం చేసి కోర్లినేషన్ నిర్వహించారు. వాడల్లోని చెత్తను డంపింగ్‌యార్డుకి తరలించారు. పంచాయతీ కార్యదర్శి పనులను పర్యవేక్షించారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సఫాయి కార్మికులు ఉన్నారు.

రాయితీ మరో రెండు రోజులే

వాంకిడి, జనవరి 8 : పెండిగ్ ట్రాఫిక్ చలాన్ల చెలింపునకు మరో రెండు రోజుల గడువే మిగిలి ఉందని సోమవారం వాంకిడి ఎస్సై సాగర్ అన్నారు. ట్రాఫిక్ ఈ చలాన్లపై రాష్ట్ర ప్రభుత్వం భారీ డిస్కౌంట్ ప్రకటించిందన్నారు. గత నెల 26నుంచి ఈ నెల10 వరకు చెల్లింపునకు అవకాశం ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. మండల వాహనదారులు పెండింగ్ చలాన్లపై రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సూచించారు. బైకులు,ఆటోలకు 80శాతం,ఫోర్ వీలర్లకు 60శాతం, ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్లపై 90శాతం భారీ వాహనాలపై 50శాతం రాయితీ ప్రభుత్వం ప్రకటించిందన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

కౌటాల, జనవరి 8 : పీఆర్టీయూ 2024 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో సోమవారం ఎంఈవో డి సోమయ్య ఆవిష్కరించారు. అనంతరం పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంఎల్ రాజు, గణపతిలు మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ ఎనలేని కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్, సీనియర్ నాయకులు రాంచందర్, జిల్లా కార్యదర్శి బీవీఆర్ ప్రసాద్, మండల మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు శైలజ, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రెబ్బెన, జనవరి 8 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్, మాదారంటౌన్‌షిప్‌లలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సుల కోసం ఉచితంగా అందించే శిక్షణ కోసం మహిళలు, యువతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 15వ తేదీలోపు గోలేటి జీఎం కార్యాలయంలోగల పర్సనల్ డిపార్టుమెంట్‌లోని సేవా సమితి కో-ఆర్డినేటర్‌కు దరఖాస్తులు అందించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9951214116 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- పాల్గొన్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్,అదనపు కలెక్టర్లు

ఆసిఫాబాద్, జనవరి 8: ప్రజాపాలన దరఖాస్తుల పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రజాసంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్‌లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వరకు దరఖాస్తులు స్వీకరించామని, దరఖాస్తుల వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్ల సమన్వయంతో ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామ తెలిపారు. ఈనెల 17వ తేదీలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమో దు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డుల వారీగా దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేదీ ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ నంబర్ , కుటుంబసభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్ లైన్ ఫారంలో ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తు ఫారంలో ఉన్న ప్రకారంగానే నమోదు చేసే విధంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించామని చెప్పారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు నిర్దేశించిన సీఎం ఆర్ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమదేవర జెండా పండుగ

చింతలమానేపల్లి: బాలాజీ అనుకోడలో జెండా పండుగ నిర్వహిస్తున్న ఆదివాసీ నాయకులు

చింతలమానేపల్లి , జనవరి 8: మండల కేంద్రంతో పాటు బాలాజీఅనుకోడ, అంబగట్ట,ఆడెపల్లి, కేతిని, దిందా, గూడెం ,కోయపెల్లి,బాబాపూర్, కోర్సిని తదితర గ్రామాల్లో భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘం గ్రామ అధ్యక్షులు అన్ని గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించారు. మహిళలు భీమదేవర గద్దెల వద్ద బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నా రు. అంబగట్ట గ్రామంలో కుమ్రం భీం విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించారు. ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ యువత కుమ్రం భీం అడుగుజాడల్లో నడవాలన్నారు. పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, బండి భిక్షపతి, అష్ట సదన్న, ముత్తయ్య, శంకర్,లచ్చన్న, శ్రీనివాస్, రాజు, లింగయ్య, హన్మంతు, గంగారాం,మహిళలు పాల్గొన్నారు.

- **బెజ్జూర్‌లో..**

బెజ్జూర్, జనవరి 8 : మండల కేంద్రంతో పాటు కుకుడ, మర్తిడి, పోతెపల్లి, కాటెపల్లి, బారెగూడ, రెబ్బెన, కుశ్నపల్లి తదితర గ్రామాల్లో కొలాంవార్ సంఘాల ఆధ్వర్యం లో భీమదేవర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణహిత నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, గంగాజలంతో దేవతలకు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీ దేవర, పోతరాజు, కిట్టస్వామి, తదితర దేవతలకు ప్రత్యేక పూజలు చేసి రాత్రి ఆటాపాట కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి పాల్గొని గిరిజన సాంప్రదాయాల ప్రకారం దేవతలకు పూజలు చేశారు. కార్యక్రమంలో పెద్దల సంతోష్, వెంకటి, దేవాజి, ఇంజిరి రాజారాం, శ్యాంరావు, కొలాంవార్ సంఘా ల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

- **రెబ్బెనలో..**

రెబ్బెన, జనవరి 8: మండలంలోని పులికుంట గ్రామంలో ఆదివాసీ కోలవార్ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం భీమాదేవర జెండా పండుగను ఆదివాసీ కోలవార్ సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్గటి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివాసీలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులికుంట సర్పంచ్ బుర్స పోశమల్లు, గ్రామపెద్దలు టేకాం భీమయ్య, మండలాధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు గువ్వల సత్యనారాయణ, టేకాం భీమేశ్, గంగుల మల్లయ్య గ్రామస్తులు ఉన్నారు.

బెజ్జూర్‌లో ఆదివాసీల ఇలవేల్పులకు పూజలు చేస్తున్న కోలవార్ సంఘ సభ్యులు

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

జైనూర్ జనవరి 8: మండల కేంద్రానికి చెందిన ఐచర్ ఓనర్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఐచర్ ఓనర్ డ్రైవర్ షేక్ రియాజ్ (45) తన సొంత ఐచర్ వాహనానికి ఉరేసుకున్నట్లు ఆయన బంధువులు పోలీసులు తెలిపారు. సోమవారం తెల్లవారుజాము న అటువైపు వెళ్తున్న వారు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అయ్యప్ప ఇరుముడి పూజలు

బెజ్జూర్, జనవరి 8: మండల కేంద్రంలోని శ్రీరంగానాయక ఆలయ ప్రాంగణంలో మండలానికి చెందిన అయ్యప్ప స్వాములు సోమవారం గురుస్వామి ఎలగందుల భిక్షపతి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మొత్తం 34 మంది స్వాములు 41 రోజులు దీక్షను పూర్తి చేసుకొని ఇరుముడితో శబరికి వెళ్లి అయ్యప్ప జ్యోతి దర్శనం చేసుకోనున్నట్లు భక్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన పూజలో మాజీ ఎమ్మెల్యే రాజ్యలక్ష్మి పాల్గొని భక్తులకు ఇరుముడి పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మనోహర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

సిర్పూర్(యు): వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

సిర్పూర్(యు) జనవరి8 : మండల కేంద్రంలో సోమవారం ఎస్ఐ రాజు సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వారు తప్పకుండా లైసెన్సు కలిగి ఉండి, రోడ్డు నిబంధనలు పాటిం చాల న్నారు. పెండింగ్ చలానాలు ఉన్న వివిధ వాహనదారులు ఈ నెల 10లోపు చెల్లిం చాలని ఎస్సై సూచించారు

రైతులకు పెట్టుబడిసాయం అందించాలి

వాంకిడి, జనవరి 8 : రైతులకు పెట్టుబడి సాయం అందించాలని మండల రైతుబంధు సమితికో-ఆర్డినేటర్(పీఏఎంసీ చైర్మన్)జబోరే పెంటు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ప్రతి వ్యవసాయ సీజన్‌లో రైతులకు కేసీఆర్ ప్రభుత్వంలో ఆరేండ్లపాటు చక్కగా రైతు బంధు అందించిందన్నారు.కరోనా వంటి ఉపద్రవ లొచ్చినా కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు ఏనాడూ ఆగలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో కంటే మరింత అధికంగా పెట్టుబడి సాయం ఇస్తామని ప్రకటించినప్పటికీ దానిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతుబంధు డబ్బులను ప్రభు త్వం తక్షణమే రైతు ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు

కాగజ్‌నగర్: దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

కాగజ్‌నగర్, జనవరి 8 : ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతున్నది. పట్టణంలోని 30 వార్డుల నుంచి మొత్తం 16,507 దరఖాస్తులు రాగ అందులో ఆరు గ్యారెంటీలకు చెందినవి 15,230 , వివిధ సమస్యలకు సంబంధించినవి 12,77 దరఖాస్తులు ఉన్నాయన్నారు. పిఫ్టల వారీగా రాత్రి, పగలు ఆన్ లైన్ ప్రక్రి య కొనసాగిసున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటివరకు 5,170 దరఖాస్తులను ఆన్‌లైన్ చేశామన్నారు. ఈ నెల 17 వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.

- **రెబ్బెన మండలంలో..**

రెబ్బెన, జనవరి 8: మండలంలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పరికిపండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ సిస్టమ్స్‌లో దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. ఐదు గ్యారంటీ పథకాల కోసం 11,156 దరఖాస్తులు రాగా సోమవారం సాయంత్రం 5గంటల వరకు 4,826 దరఖాస్తులు ఆన్‌లైన్ చేశామని చెప్పారు. ఆపరేటర్లకు సలహాలు, సూచనలు అందిస్తూ ఎలాంటి తప్పులు జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా పతాక ఆవిష్కరణ ఉత్సవాలు

సిర్పూర్(టీ) : ర్యాలీ నిర్వహిస్తున్న బౌద్ధ సంఘం నాయకులు

సిర్పూర్(టీ), జనవరి 8: మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం సిర్పూర్(టీ) తాలుకాలోని అంబేద్కర్ అభిమానులు, బౌద్ధ ఉపాసక్, ఉపాసికల ఆధ్వర్యంలో జాతీయ బౌద్ధ దమ్మ పతాక ఆవిష్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్ నుంచి నాగ మ్మ చెరువులోని గౌతమ బుద్ధుడి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ సంఘం తాలుకా అధ్యక్షుడు బసార్కర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, రానున్న బౌద్ధ పౌర్ణమి రోజు బౌద్ధ ధమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ సంఘం నాయకులు పుల్లలే నాందేవ్, సమాతా సైనిక్ దళ్ జిల్లా ఇన్‌చార్జి జాడి దిలీప్‌కుమార్, నగరాడే రాజు, బండురావ్, దుర్గం శ్యాంరావ్ పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగించుకోవాలి

లింగాపూర్ : ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ సిబ్బంది

లింగాపూర్, జనవరి 8 : మండలంలోని చోర్‌పల్లిలో సోమవారం గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న సేవలపై సిబ్బంది ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ఖాతాదారులకు గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న సేవలను కళజాత బృందం అవగాహన కల్పించారు. అనంతరం బ్యాంకు రుణాలు, సామాజిక భద్రత పథకాలు, జీవన్ జ్యోతీ, సురక్షిత బీమా, అటల్ పెన్షన్ వంటి పథకాలను ఖాతాదారులు సద్వినియో గం చేసుకోవాలన్నారు. సర్పంచ్ మర్సుకోల మనోహర్, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు

క్రికెట్ పోటీల్లో బెల్లంపల్లి జట్టు గెలుపు

బహుమతులతో బెల్లంపల్లి రీజియన్ జట్టు

రెబ్బెన, జనవరి 8: కొత్తగూడెంలో జరిగిన జూనియర్, సీనియర్ విభాగాల్లో క్రిసెట్-2024 కంపెనీ స్థాయి అధికారుల క్రికెట్ పోటీల్లో బెల్లంపల్లి రీజియన్ క్రికెట్ జట్టు చాంపియన్‌గా నిలిచినట్లు బెల్లంపల్లి ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి సోమవారం తెలిపారు. సింగరేణి సీఅండ్ఎండీ బలరాం జట్టును అభినందించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి ఖేల్‌కూద్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఆసిఫాబాద్, జనవరి8 : ఇటీవల మంచిర్యాల జిల్లాలోని రాంపూర్‌లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో ఆసిఫాబాద్ శిశుమందిర్ విద్యార్థులు ఖేల్‌కూద్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వర్ రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు రిషిత, శిరీష, అక్షర, నిఖిత, అశ్విని, అశ్విత, రషితలను పాఠశాల కమిటీ సభ్యులు సోమవారం అభినందించారు. బోనగిరి సతీశ్‌బాబు, శ్రీనివాస్, వేణుగోపాల్, మధుకర్, వెంకటేశ్వర్లు, కమలాకర్, శిశాల్ సిబ్బంది పాల్గొన్నారు.

గన్నారంలో కుమ్రం భీం విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి 8 : కాగజ్‌నగర్ మండలంలోని గన్నారం గ్రామంలో ఆదివాసీ కొలాంవార్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కుమ్రం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య మాట్లాడుతూ.. ఆదివాసీ కొలాంవార్‌లు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదివాసీ కొలాంవార్(మన్నేవార్) ల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనికి సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే రాజ్యలక్ష్మి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఆదివాసీ కొలవార్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్స వెంకటేశ్, సర్పంచ్ దోతుల శ్రీను,నాయకులు బుర్స సురేశ్, పోచం, గువ్వల లస్మ య్య, నరేశ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి



పెంచికల్‌పేట్ : డిజిటల్ బోధనను పరిశీలిస్తున్న సర్పంచ్ కావ్య

పెంచికల్‌పేట్, జనవరి 8 : విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని సర్పంచ్ గణపురం కావ్య అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రధానోపాధ్యాయిని విజయనిర్మలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు బోధన ప్రవర్తననే నిత్య జీవితంలో తొలిమెట్టని చెప్పారు. విద్యతోపాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుంచే తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి,భారతి ,నగేశ్ పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం

రెబ్బెన: ఖైర్‌గూడ ఓసీపీలో కార్మికులతో మాట్లాడుతున్న పేరం శ్రీనివాస్

రెబ్బెన, జనవరి 8 : సింగరేణి కార్మికుల సమస్యలపై ఐఎన్‌టీయూసీ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో సోమవారం పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో గెలిచిన సంఘం మ్యానిఫెస్టోలో పెట్టిన డిమాండ్‌ల సాధనకు తమ వంతు సహకారం అందిస్తునే వారితో అమలు కాని వాటిపై కార్మికుల సహకారంతో పోరాటం చేసి హక్కులు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు మాధవకృష్ణ, సంజీవరెడ్డి, మసాడి నారాయణ, కాంపెల్లి రమేశ్, పర్వేజ్, భాస్కర్, అనంత్, కుమార్, స్వామి, అడే శ్రీనివాస్, తిరుపతి, కే.శ్రీనివాస్, కృష్ణ మూర్తి, చిన్నయ్య, అనిల్‌కుమార్, సూర్యనారాయణ, మల్లేశ్, భాను, సతీశ్, ప్రభాకర్ పలువురు ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ

రాళ్లపేటలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో అక్షింతలకు పూజలు చేస్తున్న భక్తులు

రెబ్బెన, జనవరి 8: మండలంలోని రాళ్లపేట గ్రామంలో కొలువైన శ్రీటలక్ష్మినరసింహాస్వామి ఆలయంలో సోమవారం అయోధ్య శ్రీరామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వారు అందించిన శ్రీరాముని అక్షింతలకు పూజలు నిర్వహించి గ్రామప్రజల సమక్షంలో భక్తులందరికీ అందించినట్లు ఆలయ అర్చకుడు ఉపేందర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని అక్షింతలు తమ ఇళ్లకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజ్మీర మురళీధర్, మొగిలి, శ్రావణ్ ఉన్నారు.

చింతలమానేపల్లిలో..

చింతలమానేపల్లి, జనవరి 8 మండలంలోని చిత్తం గ్రామంలో అభయాంజనేయ ఆలయం ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామయ్య గ్రామపెద్దలు సోమవారం అయోధ్య అక్షింతలకు పూజలు నిర్వహించి ఊరేగింపుగా ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. మడావి సోమయ్య, ఆత్రం బాపు, మడావి వసంత్, ఆత్రం సత్యవన్, బండు, దివాకర్, మహిళలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By this deed I, the undersigned **KUMMARI MUTHYAM S/o. KANUGULA GANGANNA** R/o. H.No.2-48/112, Pakpatla (V). Soan (M) Nirmal (Dist) 504105 have Changed my name to **KANUGULA MUTHYAM S/o. KANUGULA GANGANNA** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

సిర్పూర్: 91827 77671, 91827 77677